**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.05.2018.**

# "మహానాడు" బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్

విజయవాడ, తాడిగడపలోని సిద్ధార్థా ఇంజనీరింగ్ కళాశాలలో ది.27.05.2018 నుండి ది.29.05.2018 వరకు మూడు రోజుల పాటు తెలుగుదేశం ప్రభుత్వ నిర్వహించ నున్న మహానాడు కార్యక్రమాన్ని పురస్కరించుకుని విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు, కళాశాలలో జరుగుతున్న బందోబస్తు ఏర్పాట్లను ది.21.05.2018న పరిశీలించడం జరిగింది.

సిద్ధార్థా ఇంజనీరింగ్ కళాశాల మైదాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వి.ఐ.పి మరియు వి.వి.ఐ.పి సెక్యూరిటీల ఏర్పాట్లును, మీటింగ్ ప్రదేశం, పార్కింగ్ ఏర్పాట్లను, ఫుడ్ ఎరేంజ్‌మెంట్ కోరకు ఏర్పాట్లను మరియు చుట్టు ప్రక్కల జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ అధికారులు మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో చర్చించి, తగిన సూచనలు మరియు సలహాలు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతీ రాణా ఐపిఎస్ గారు, లా & ఆర్డర్-1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, అడ్మిన్ డి.సి.పి శ్రీ బ్రహ్మారెడ్డి గారు, ఇంఛార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాదరావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి శ్రీ నాగరాజు గారు, సి.ఎస్.డబ్ల్యూ ఏ.సి.పి శ్రీ శ్రీనివాస్ గారు సెంట్రల్ జోన్ ఏ.సి.పి శ్రీ సత్యానందం గారు, ఎస్.బి ఏ.సి.పి శ్రీ రమేష్ బాబు గారు, పెనమలూరు నియోజక వర్గం యమ్.ఎల్.ఎ శ్రీ బోడే ప్రసాద్ గారు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు తదితరు పాల్గోన్నారు.

-- xx --